REGD : No. H 18

విడిప్రతి 0–25 పై.

22–4–66 శుక్రవారం

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 16

మంత్రి పి. సి. సరదాలు, సరసాలు

## చేతలలో మెప్పిస్తారు– మాటలలో నొప్పిస్తారు!

"ధనవంతులను నొప్పించడం నాకసరదా. ఆగుణం మా నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారికికూడా వుంది" అని శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారు కనిగిరి సభలో చలోక్తిగా అన్నారట. నిజమే! పి. సి. చేతలలో ధనికులను మెప్పిస్తారు; మాటలలో నొప్పిస్తారు!!

ఆరోపించేవారు ఆత్మవిమర్శచేసుకోవాలె

# నెల్లూరు, వరంగల్ పరిణామాలు: ముఖ్యమంత్రి వ్యాఖ్య

(మా హైదరాబాదు విలేఖరి)

ఆంధ్ర కాంగ్రెసువాదుల్లో అభిప్రాయ భేదాలు తీవ్రరూపం దాల్చుతున్నాయనడానికి తార్కాణాలు ఏర్పడుతున్నాయి. ఈ తార్కాణాల్లో మొదటిది, ఎన్నడూ లేనిది నీలం సంజీవరెడ్డిగారు ఈ విభేదాలగూర్చి విలేఖరులతో ప్రసంగించడం.

ఖమ్మంజిల్లాలో పర్యటిస్తున్న సందర్భంలో సంజీవరెడ్డి, తమతో పర్యటిస్తున్న హైదరాబాదు విలేఖరులతో మాట్లాడుతూ, నెల్లూరుజిల్లా కాంగ్రెసువాదుల్లోను వరంగల్ లోను విభేదాలు ఏర్పడినమాట వాస్తవమేనని నమ్మతించారు. ఇలాంటివి అప్పుడప్పుడు సంభవిస్తూ వుంటాయి; కాని "సర్దుకునిపోవాలి ... పి. సి. సుబ్బారెడ్డిగారు కాంగ్రెసుకు హానిచేసేవని ఏదీచేయరని నా నమ్మకం" అన్నారు.

"రాష్ట్రపరిపాలనా నిర్వాహణ సులభ

—తరువాయి 6 వ పేజీలో

ఇదీ ఆ చిత్రం!



ఇదే గతవారం మేము పేర్కొన్న ఆచిత్రం; ఆంధ్ర రాజకీయ వర్గాలలో కొంత సంచలనం కల్గించిన చిత్రం; పి. సి.–సంజీవయ్య సఖ్యతకు ప్రత్యక్ష సాక్ష్యంగా తెనుగు పత్రికలకుమాత్రం విడుదలచేయబడిన చిత్రం; స్థలం, సమయం, సందర్భం తెలిసిందే. సంజీవయ్యగారు ఒకవిందుచేసి; కాంగ్రెస్‌అధ్యక్షుడు కామరాజ్, ప్రధాని ఇందిరాగాంధీగారలతోపాటు పి. సి.ని కూడా కూర్చోబెట్టి, తాము చెరి ఒకవైపు అనుకొని చిరునవ్వుతో సంజీవయ్య–రఘురామయ్యగారలు తీయించుకున్నచిత్రం.

# కోటసమితి సమ్మేళన సంరంభం

## పంచమ మేళా మే 2 నుండి 5 వరకు చిట్టమూరులో





## బ్రహ్మాండంగా జరుగుతుంది

6 గురు మంత్రులు; ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు; విద్యుచ్ఛక్తిబోర్డు, ఆర్. టి. సి., ఖాదీబోర్డు అధ్యక్షులు; 11 మంది శాసనసభ్యులు; 10 మంది సమితి అధ్యక్షులు;

శ్రీమతి సావిత్రి – జెమినీ గణేశన్ గారలు పాల్గొంటారు.

ప్రదర్శనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, రైతుసభ ఇంకా ఎన్నోఎన్నో అంశాలు

—— నాలుగురోజుల కార్యక్రమ వివరాలు 12-వ పేజీలో చదవండి ——









